ఆట కావాలా? పాట కావాలా? క్రికెట్ ఆడాలా? యోగా చేయాలా? వ్యాయామం చేయాలా? సినిమా, సీరియళ్ల షూటింగ్ చూడాలా? ప్రకృతి ఒడిలో సేదతీరాలా? ఏపుగా పెరిగిన చెట్ల మధ్యలో జాగింగ్ చేయాలా? స్వచ్ఛమైన గాలి పీల్చాలా? అయితే చలో హెచ్‌ఎంటీ అంటున్నారు పరిసర ప్రాంత కాలనీలు, బస్తీల ప్రజలు. ఒకప్పుడు వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించిన హిందుస్థాన్ మెషిన్ టూల్స్ ప్రాంతం.. ఇప్పుడు ఆహ్లాదానికి కేరాఫ్‌గా మారింది.

చలో..ఖేలో..

ఆహ్లాదం, ఆరోగ్యం పంచుతున్న హెచ్‌ఎంటీ అటవీప్రాంతం

- ప్రత్యేక ఆకర్షణగా ఊడల మర్రి, నెమళ్లు
- రోజూ వేలాది మంది యోగా, వ్యాయామం, క్రీడలు
- అనేక సినిమా, సీరియళ్ల షూటింగ్..



క్రికెట్, వాలీబాల్ ఆడుతున్న యువకులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించిన హిందుస్థాన్ మెషిన్ టూల్స్(హెచ్ఎంటీ) పరిశ్రమ ప్రస్తుతం మూతపడింది. అయితే ఈ పరిశ్రమకు సంబంధించి 1000 ఎకరాలకు పైగా భూమి ఉంది. ఇక్కడ జీహెచ్ఎంసీ, హెచ్ఎంటీ యాజమాన్యం, పర్యావరణ ప్రేమికులు భారీగా మొక్కలను పెంచడంతో అటవీప్రాంతంగా అవతరించింది. మధ్యలో అంతర్గత రహదారులు, కాలిబాటలు కూడా ఉన్నాయి. వేల ఎకరాలు ఉండడం, అటవీ ప్రాంతం కావడంతో వర్షంనీరు నిలిచేందుకు అక్కడక్కడా గుంతలు, చెక్ డ్యామ్‌లు సైతం అప్పట్లో కట్టించారు. ప్రస్తుతం ఈ అటవీప్రాంతం ప్రజలకు ఆరోగ్యంతోపాటు ఆహ్లాదాన్ని పంచుతోంది. గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో హెచ్ఎంటీ ప్రాంతం విస్తరించి ఉంది. గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ప్రాంతాల్లోని చింతల్, చంద్రాగనగర్, భగత్‌సింగ్‌నగర్, నందానగర్, కుత్బుల్లాపూర్ గ్రామం, జీడిమెట్ల, షాపూర్‌నగర్, గాజులరామారం, ఐడీపీఎల్, గణేష్‌నగర్, బాపునగర్, పద్మానగర్ ఫేజ్-1, 2, చెరుకుపల్లి ఇలా వందల సంఖ్యలో ఉన్న కాలనీలు, బస్తీల ప్రజలకు ఒక జీవధారగా మారింది.

పచ్చని చెట్లే ప్రత్యేక ఆకర్షణ..

హెచ్ఎంటీ స్థలంలో లక్షలాది సంఖ్యలో ఉన్న పచ్చని చెట్లు, పక్షుల కిలకిలా రాగాలు, నెమళ్ల సంచారం, పావురాల గుంపులు ఇక్కడికి వెళ్లే వారికి దర్శనమిస్తాయి. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6, 7 గంటల వరకు ఇక్కడికి వేలాది ప్రజలు వ్యాయామం, యోగాసనాలు చేసుకునేందుకు వస్తారు. అడవిలో ఒక క్రమ పద్ధతిలో నాటిన చెట్ల మధ్యలోంచి వాకింగ్, జాగింగ్ చేయడం గొప్ప అనుభూతి పొందుతున్నారు. అక్కడక్కడ ఉన్న బండరాళ్ల(గుండ్ల)పై యోగాసనాలు చేస్తూ.. ఉత్తేజితులవుతున్నారు. దీంతో ఈ ప్రాంతం సమీప కాలనీలు, బస్తీల ప్రజలకు, క్రీడాకారులకు డెస్టినీగా పేరుపొందుతుంది.


క్రీడలకు నెలవు..

ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అనే తేడా లేకుండా పిల్లలు, పెద్దలు, విద్యార్థులు, క్రీడాకారులు ఇక్కడికి వచ్చి ఆటలాడుతున్నారు. క్రికెట్, వాలీబాల్, షెటిల్ వంటి తదితర క్రీడలను ఆడుతూ ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. అక్కడక్కడ పిల్లలు ఆడుకునేందుకు క్రీడా పరికరాలు సైతం ఉన్నాయి. ప్రధానంగా చెట్లమధ్యలో ఉన్న ఖాళీస్థలాల్లో నెట్‌లు ఏర్పాటు చేసి ఉండడంతో, కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి షెటిల్ ఆడుతూ ఎంజాయ్‌చేస్తున్నారు. ఆటలాడుతున్న సమయంలో వచ్చే నెమళ్లను చూస్తూ పిల్లలు సంబురడిపోతున్నారు.

మరో ఊడల మర్రి..

హెచ్ఎంటీ అటవీ ప్రాంతంలోని మధ్యలో ఓ భారీ మర్రిచెట్టు ఉంది. వందల సంవత్సరాల వయసు గల ఈ చెట్టుకు ఊడలు వచ్చి ఉండడంతో పాటు పరిసరాల్లో పచ్చని చెట్లుండడం ప్రజలను ఆకర్షిస్తోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ఉన్న ఊడల మర్రిని చూడని వారు ఇక్కడికి వచ్చి చూడడం, మా వద్ద కూడా ఓ ఊడల మర్రి ఉందంటూ ఇరుగు పొరుగు వారికి చెప్పుకోవడం, ఫోన్లలో స్టేటస్ పెట్టుకోవడం జరుగుతోంది. ఈ మర్రి చెట్టు కింద ఉన్న ఊడలకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పరిసరాల్లో ఉన్న చెట్లకు సైతం రంగులు అద్దడంతో చూపరులను ఆకట్టుకుంటోంది. కొన్ని సినిమాలు, ప్రైవేట్ పాటలను చిత్రీకరించేందుకు ఈ మర్రి చెట్టు ఉపయోగపడుతుందని స్థానికులు తెలుపుతున్నారు. కొందరు భక్తులు ఈ చెట్టు వద్దకు వచ్చి భోజనాలు వండుకుని తినడంతో సరదాగా కుటుంబ సభ్యులతో టూర్‌కు పోయినట్లుగా ఉంటుందని తెలుపుతున్నారు.





నెమలి సంచారం



ఆహ్లాదంగా వరుస క్రమంలో చెట్లు

స్వచ్ఛమైన వాతావరణం



నేను నగరంలో ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ నిత్యం బిజీగా ఉంటాను. పనిలో పడుతూ కుటుంబ సభ్యులతో ఎక్కడికీ వెళ్లలేకపోతుండేవాడిని. కొందరు చెప్పడంతో ఒకరోజు నేను వచ్చి హెచ్ఎంటీ అటవీ ప్రాంతాన్ని చూశాను. సెలవు దొరకిన ప్రతిసారి మా భార్య, పిల్లలు, ఇంటి పక్కన వారితో ఇక్కడికి వస్తాను. పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదంగా ఉండేలా షెటిల్ ఆడడం, వాకింగ్ చేయడం జరుగుతోంది. నగరంలో కాలుష్యం పెరుగడంతో మంచి వాతావరణం దొరకడం కష్టమనిపించేది. కానీ హెచ్ఎంటీకి వచ్చాక తెలిసింది. నగరంలోనూ ఇంతమంచి వాతావరణం దొరుకుతుందని అనుకోలేదు. ఎవరైనా ఖాళీ సమయం దొరికితే ఇక్కడికి కుటుంబ సభ్యులతో వచ్చి ఎంజాయ్ చేయడానికి బాగుంటుంది.

– శివ, గణేష్‌నగర్, చింతల్ వాసి



హెచ్ఎంటీ అటవీ ప్రాంతంలోని ఊడల మర్రి చెట్టు, పరిసరాలు



ఊడల మర్రి వద్ద సినిమా షూటింగ్



ఫీజు బకాయిలను విడుదల చేయాలి



సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో టీఎన్ఎస్ఎఫ్, టీడీపీ నాయకులు

హైదర్‌నగర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ ఫీజు బకాయిల మొత్తాన్ని విడుదల చేయాలని, గురుకుల పాఠశాలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్లలో వసతులు పెంచాలని సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డికి శనివారం టీఎన్ఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం అందజేశారు. 2022-23, 2023-24 విద్యా సంవత్సరాలకు సంబంధించిన ఫీజుబకాయిలను విడుదల చేయకపోవడంతో విద్యార్థులు కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు, యాజమాన్యాలు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ సీనియర్ నాయకుడు రామోజు శివకుమార్, టీడీపీ సీనియర్ నాయకుడు కొడాలి రవికుమార్, నాయకులు సందీప్, సాయిరామ్, సిరాజ్, ఉత్తమ్ పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో ప్రతి సోమవారం 'క్లీన్ అండ్ గ్రీన్'



క్యాంపస్ పరిసరాలను పరిశీలించి, అధికారులకు సూచనలిస్తున్న ఇన్‌చార్జి వీసీ డాక్టర్ బాలకిష్టారెడ్డి, పక్కన రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు

హైదరాబాద్‌సిటీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ ఇన్‌చార్జ్ వీసీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బాలకిష్టారెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. యూనివర్సిటీ క్యాంపస్ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు కీలకనిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి సోమవారం పరిశుభ్రత వారంగా పాటించాలని అధికారులకు సూచించారు. ఇందులో పారిశుధ్య కార్మికులతో పాటు ఇంజనీరింగ్ విభాగం సిబ్బందిని, ఎన్ఎస్ఎస్ వలంటీర్లను, విద్యార్థులు, ఉద్యోగులు, అధికారులను కూడా భాగస్వాములను చేయాలని, ఈ మేరకు అన్ని విభాగాలకు సర్క్యులర్ జారీచేయాలని రిజిస్ట్రార్‌కు సూచించారు. కాగా, శనివారం ఉదయం వర్సిటీ రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావుతో కలిసి వీసీ బాలకిష్టారెడ్డి క్యాంపస్ పరిసరాలను పరిశీలించారు. ప్రధాన ద్వారం నుంచి పరిపాలన భవనం వరకు క్లీన్‌అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పేకాట రాయుళ్లు అరెస్టు

హైదర్‌నగర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న అడ్డగుట్టలోని ఎన్‌గ్రాండ్ ఓయో రూమ్స్ రూమ్‌నెంబరు 501లో పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు బాలానగర్ ఎస్ఓటీ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న తెలుగు జనార్దన్, పొందూరి సురేష్, పుల్లయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణారెడ్డి, గంగాధర జగన్, నర్సింహారెడ్డి, బెగారి రవిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.1,78,160, ఏడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. విచారణ నిమిత్తం వారిని కేపీహెచ్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

హైదర్‌నగర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఫేజ్-4 ఫ్లై ఓవర్ వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం ఉదయం కేపీహెచ్‌బీ ఫేజ్-4 ఫ్లైఓవర్ వద్ద 35ఏళ్ల వ్యక్తి మృతదేహం ఉందని స్థానికులు సమాచారం అందించారు. మొబైల్ పెట్రోలింగ్ పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు స్థానికులను విచారించగా శుక్రవారం సాయంత్రం సదరు వ్యక్తి వైన్‌షాపు వద్ద ఫిట్స్‌తో ఇబ్బంది పడ్డాడని, సపర్యలుచేసి అక్కడి నుంచి పంపిచినట్లు గుర్తించారు. మృతుడి చేతిపై శ్రీత అని పచ్చబొట్టు ఉందని, ఆహారం లేక అతిగా మద్యం తాగి మృతిచెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

2బీహెచ్‌కే ఇళ్లకు మరమ్మతులు చేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదర్‌నగర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని డబుల్‌బెడ్ రూంలు అందుకున్న లబ్ధిదారులు వారి ఇళ్ల వద్ద వర్షపునీరు సెల్లార్లలోకి రావడంతో ఇబ్బందులు పడుతున్నారని, మరమ్మతులు చేసి వారికి ఇవ్వాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం ఆయన నిజాంపేట కమిషనర్, అధికారులతో కలిసి నిజాంపేటలోని డబుల్‌బెడ్‌రూం ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు అందించిన ప్రాంతాల్లో నీటి, కరెంటు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్లను ఇవ్వడంలో జాప్యం చేస్తుందని, పేదలు అద్దెలు కట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారని త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, నిజాంపేట్ కమిషనర్, ఎలక్ట్రికల్ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

పీజేఆర్‌కు నివాళి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకొని టీపీసీసీ కార్యదర్శి గాలి బాలాజీ, రేవంత్‌రెడ్డి సైన్యం వ్యవస్థాపక అధ్యక్షుడు పీఆర్ నాయుడు ఆధ్వర్యంలో టెంపుల్ బస్టాపులో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పేదలకు పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని ప్రవీణ్‌కుమార్, దొడ్డి రంగస్వామి, రామారావు, మగ్దూం, రాజేష్‌గౌడ్, లడ్డు సాయి తదితరులు పాల్గొన్నారు. అలాగే కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీలో పీజేఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యేగా, కార్మిక నాయకుడిగా పీజేఆర్ సేవలను కొనియాడారు.

- **హైదర్‌నగర్:** మూసాపేట్ వడ్డెరబస్తీలో పీజేఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
- కేపీహెచ్‌బీ భాగ్యనగర్‌కాలనీలో స్వర్గీయ జనార్దన్‌రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంగళరావు, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



ఆల్విన్‌కాలనీ పీజేఆర్‌నగర్‌లోని పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్



టాటా, మన్మోహన్‌సింగ్, పీజేఆర్‌కు నివాళి

హైదర్‌నగర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): రతన్‌టాటా జయంతి, మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ అంతిమయాత్ర, పీజేఆర్ వర్ధంతి సందర్భంగా ఈ ముగ్గురి చిత్రపటాలకు ఆల్విన్‌కాలనీ పాపిరెడ్డినగర్‌లో స్థానికులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు.

అయ్యప్పస్వామి ఊరేగింపులో ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గం భరత్‌నగర్‌లో అయ్యప్పస్వామి ఆలయంలో జరిగిన అయ్యప్పస్వామి ఊరేగింపులో ముఖ్యఅతిథిగా పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు వాసిరెడ్డి కృపాకర్, వాసిరెడ్డి బాలు, నరేంద్రపటేల్, సత్తయ్య, అయ్యప్పమాలాధరణ భక్తులు పాల్గొన్నారు.



స్వామివారి పల్లకి మోస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

భాగ్యనగర్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు

హైదర్‌నగర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్‌లో కొడాలి రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని భాగ్యనగర్ ఫేజ్-3లో నిర్వహించారు. కార్యక్రమంలో స్థానికులు వెంకట్, శ్రీధర్, శేఖర్, కృష్ణ, షేశాంక్, మస్తాన్, రాధాకృష్ణ, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ సభ్యత్వాలు అందజేస్తున్న కొడాలి రవికుమార్

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.11, వంకాయ రూ.23, బెండకాయ రూ.28, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.28, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.17, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.25, గోబి పువ్వు రూ.30, దొండకాయ రూ.45, చిక్కుడుకాయ రూ.40, గోరుచిక్కుడు రూ.35, బీట్‌రూట్ రూ.28, క్యాప్సికం రూ.43, ఆలుగడ్డ రూ.25, కీర రూ.13, దోసకాయ రూ.18, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.18, కంద రూ.60, ఉల్లిపొరక రూ.55, ఉల్లిగడ్డ రూ.34, మామిడికాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.37, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.28, గుమ్మడికాయ రూ.30, నిమ్మకాయలు రూ.30-40, మునగ కాయలు రూ.12-16, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.100, వెల్లుల్లి రూ.360, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.40, కరివేపాకు రూ.100, పర్వల్ రూ.55, పల్లికాయ రూ.60, లోబా రూ.30, ఆ కాకరకాయ రూ.60. పైన పేర్కొన్న ధరలు ఈరోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

● జడ్సీని కలిసిన కార్పొరేటర్ మందడి



జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌ను శనివారం కేపీహెచ్‌బీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు కలిశారు. డివిజన్ పరిధిలోని సమస్య గురించి జడ్సీకి వినతిపత్రం అందజేశారు. పెండింగ్ పనులకు నిధులను విడుదల చేయాలని కార్పొరేటర్ కోరారు.

– కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి).

● ఎలక్ట్రిసిటీ ఉద్యోగి రామారావుకు శ్రద్ధాంజలి



తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 1104 ఆధ్వర్యంలో కూకట్‌పల్లి ఈఆర్‌వోలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రామారావుకు శనివారం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జేవీ రామ్మోహన్, పి.కోటేశ్వరరావు, రఘు, వెంకటేష్, ఇందిర తదితరులు ఉన్నారు.

– కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి)

● యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడికి సత్కారం



తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన జక్కిడి శివచరణ్‌రెడ్డిని శనివారం కూకట్‌పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సలీం ఉద్దీన్ మర్యాదపూర్వకంగా కలిసి, ఆయనను సత్కరించారు. పార్టీ బలోపేతం గురించి చర్చించినట్లు పేర్కొన్నారు.

– కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి)


కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌తో పాస్టర్లు

కార్పొరేటర్‌కు సన్మానం

మియాపూర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని పాస్టర్లు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కేక్ కట్ చేయించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు స్వామి, సోలమన్, రాజు, విజయ్‌కుమార్, వందన్‌కుమార్, ప్రశాంత్‌కుమార్, బిషప్, ఫిలిప్, సుకుమార్, రాణి, జాన్‌రాజు, విజయరాజు, శేఖర్, ఫిలిప్, ప్రశాంత్ పాల్గొన్నారు.


వివేకానందనగర్ రోడ్డు డివైడర్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

రోడ్డు పనుల పరిశీలన

హైదనగర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ తెలిపారు. వివేకానందనగర్ కమాన్ నుంచి రూ.కోటి అంచన వ్యయంతో చేపడుతున్న రోడ్డు డివైడర్ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ట్రాఫిక్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు డివైడర్ పనుల వేగం పెంచాలని, పనులు జరిగే సమయంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత విషయంలో రాజీ పడకూడదని ఎప్పటికప్పుడు పనులు పర్యవేక్షించాలని సూచించారు. పనులు పూర్తయితే చాలా ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.


చెక్కును అందజేస్తున్న హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కొండా విజయ్

మహిళకు హోప్ ఫౌండేషన్ చేయూత

చందానగర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్టేట్‌బ్యాంక్ సిబ్బంది లక్ష్మి అనే మహిళ కొన్ని సంవత్సరాల నుంచి అనారోగ్య సమస్యతో ఇబ్బందులు పడుతుంది. వైద్య ఖర్చులు భారంగా మారాయి. విషయం తెలుసుకున్న స్టేట్‌బ్యాంకు సిబ్బంది సహాయం చేయాలని హోప్ ఫౌండేషన్‌ను కోరారు. ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ కొండా విజయ్ రూ.20 వేల చెక్కును బ్యాంకు జనరల్ మేనేజర్ భాస్కర్, రీజినల్ మేనేజర్ నారాయణకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఆపదలో ఉన్న వారికి హోప్ ఫౌండేషన్ చేయూత నివ్వడం సంతోషంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు.

పట్టుదలతో చదివితే విజయాలు

చందానగర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): పట్టుదలతో లక్ష్య సాధనకు కృషి చేస్తే విజయాన్ని సాధించవచ్చని డికార్డు సంస్థ ఎండీ జి.వాణి, కిమ్స్ హాస్పటల్ ఇంటర్నేషనల్ కార్డియాలజీ కార్డ్ అన్నారు. గంగారంలోని సుమన్ మహిళా దక్షిత సమితి చైర్మన్ సరోజ్ బజాజ్ ఆధ్వర్యంలో శనివారం విద్యాసంస్థల ప్రాంగణంలో విజయానికి స్ఫూర్తిగా ఉండండి అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చిన ప్రముఖులు జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు వస్తాయని, వాటి పరిష్కార దిశగా ప్రయత్నిస్తే ఫలితాలు అందుకుంటామన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న లక్ష్యాన్ని చేధించే దశలో ఎన్ని కష్టనష్టాలు వచ్చిన ముందుకెళ్తేనే విజయాలు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.


ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిళ్లు

గోవా, చెన్నై నుంచి అక్రమంగా మద్యం దిగుమతి

- పట్టుకున్న ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ టీమ్స్
- 3 లక్షల విలువైన 113 బాటిళ్లు స్వాధీనం, ఇద్దరి అరెస్టు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): న్యూ ఇయర్ వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో.. పార్టీల నిర్వాహకులు, మద్యం ప్రియులను మచ్చిక చేసుకొని ఇతర ప్రాంతాలకు చెందిన ఖరీదైన మద్యాన్ని విక్రయించి సొమ్ము చేసుకోవాలని చూస్తున్నారు. ఈ క్రమంలో గోవా, చెన్నై నుంచి ఖరీదైన మద్యాన్ని అక్రమంగా దిగుమతి చేసుకుంటున్న రెండు ముఠాలను ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌టీఎఫ్ టీమ్‌లు పట్టుకున్నాయి. గోవా, చెన్నై నుంచి ఇద్దరు వ్యక్తులు అక్రమంగా మద్యాన్ని దిగుమతి చేసుకొని షేక్‌పేటలో ఉన్న ఓ వ్యక్తికి విక్రయిస్తుండగా.. విశ్వసనీయ సమాచారం అందుకున్న ఎస్‌టీఎఫ్ టీమ్ సీఐ భిక్షరెడ్డి, ఎస్సై బాలరాజు తన సిబ్బందితో దాడిచేసి పట్టుకున్నారు. అక్కడ వారి వద్ద 18 నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నగరానికి చెందిన ఫైజల్, ఆదిల్ అనే ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వారికి చెన్నైకి చెందిన సతీష్ అనే వ్యక్తి మద్యం సరఫరా చేస్తున్నట్టు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. గోవా నుంచి సికింద్రాబాద్‌కు వచ్చే వాస్కోడిగామా రైల్లో నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ దిగుమతి అవుతుందని సమాచారం అందడంతో వికారాబాద్ ఎక్సైజ్ పోలీసులు అప్రమత్తమై రైల్లో సోదాలు జరిపి 95 మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. రెండు చోట్ల స్వాధీనం చేసుకున్న 113 బాటిళ్ల మద్యం విలువ రూ. 3 లక్షలు ఉంటుందని ఎక్సైజ్ ఉన్నతాధికారులు వెల్లడించారు.

ఆస్పత్రి సీఈఓకు డాక్టర్ పేరుతో టోకరా

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కొంపల్లిలోని ఓ ఆసుపత్రి సీఈఓకు మాయమాటలు చెప్పి, ఫోన్‌పే ద్వారా ఐదు వేల రూపాయాలను ఓ నకిలీ డాక్టర్ తస్కరించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొంపల్లి ప్రాంతంలో పి.శశిధర్‌గౌడ్ గౌతమ్ నీరో కేర్ సెంటర్‌లో సీఈఓగా పనిచేస్తున్నాడు. అతడికి గత నెల 22న మధ్యాహ్నం 2.20 గంటలకు డాక్టర్ గోపాల్, నీరో సర్జన్ పేరుతో ఓ ఫోన్‌కాల్ వచ్చింది. మీ ఆసుపత్రి ఎండీ నా స్నేహితుడని ఆ వ్యక్తి తెలిపాడు. అలాగే మా మామకు యాక్సిడెంట్ అయింది, అంబులెన్స్‌లో మీ ఆసుపత్రికి పంపిస్తున్నాను, ఆయన ఫోన్‌పే లిమిట్ దాటిపోయిందని, 5వేల రూపాయాలు ఫోన్‌పే చేస్తే అంబులెన్స్‌కు చెల్లిస్తారని చెప్పాడు. నకిలీ డాక్టర్ చెప్పిన విధంగా శశిధర్‌గౌడ్ 5వేల రూపాయాలు చెల్లించాడు. ఎంతకూ యాక్సిడెంట్ కేసు రాకపోవడంతో తిరిగి ఫోన్ చేయగా, అతడు అసభ్య పదజాలంతో దుర్భషలాడాడు. దీంతో మోసపోయానని తెలిసి శశిధర్ పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నకిలీ డాక్టర్ గుంటూరు జిల్లా, కాకుమాను ప్రాంతంలోని గరికపాడు గ్రామానికి చెందిన భార్గవ్‌గా గుర్తించి శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అనుమతులకు మించి అంతస్తులు

- శేరిలింగంపల్లిలో యథేచ్ఛగా నిబంధనల ఉల్లంఘన
- కాసుల కక్కుర్తి.. పట్టించుకోని అధికారులు

అనుమతులకు మించి అక్రమ అంతస్తుల నిర్మాణాలు ఇప్పుడు హైటెక్‌సిటీలో హాట్‌టాపిక్‌గా మారాయి. నిబంధనల ప్రకారం కేవలం జీ+1, 2 అనుమతులు తీసుకుని యథేచ్ఛగా అదనపు అంతస్తులను నిర్మిస్తున్నారు. కాసుల కక్కుర్తో.. నిర్లక్ష్యమో ఏమో కానీ అధికారులు ఆయా ఏరియాల్లో జరుగుతున్న అతిక్రమణ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించడం లేదు. దీంతో పుట్టగొడుగుల్లా అక్రమ అంతస్తుల నిర్మాణం సాగుతోంది.

మియాపూర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కొన్నేళ్లుగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అక్రమ అంతస్తుల అవినీతి తంతు యథేచ్ఛగా సాగుతోంది. పత్రికల్లో, ప్రసార మాధ్యమాల్లో అక్రమ అంతస్తులపై కథనాలు వచ్చినప్పుడు అధికారులు స్పందించి తూతూమంత్రాంగా రంధ్రాలు చేసి వదిలేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 6 నెలల తర్వాత హైడ్రా సంస్థను ఏర్పాటు చేసి చెరువుల ఎఫ్‌టీఎల్ భూముల్లో నిర్మించిన నిర్మాణాలపై కొరాఢా ఝులిపించింది. దీంతో ఒక్కసారిగా అక్రమ అంతస్తులు, చెరువుల ఆక్రమణలు, ప్రభుత్వ భూముల కబ్జాదారులు ఒక్కసారిగా ఉలికిపడ్డారు. మొదట్లో వేగంగా పరుగెత్తిన హైడ్రా కొద్దినెలలకే దానిపై ఫోకస్ తగ్గించింది. ఇదంతా ఒక ఎత్తయితే శేరిలింగంపల్లి జంట సర్కిళ్లలో మాత్రం అనేక ప్రాంతాల్లో అనుమతులకు మించి నడుస్తున్న అక్రమ అంతస్తులపై అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఎక్కడ కూడా నోటీసులు కానీ, కూల్చిన దాఖలాలు కానీ లేవు. దీంతో ప్రభుత్వ ఖజానాకు గండిగొడుతూ జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్‌లో అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో టౌన్‌ప్లానింగ్ అధికారులు, చైన్‌మెన్‌లు, డిప్యూటీ కమిషనర్లను బదిలీలు చేసినపట్టికీ నిబంధనలను అతిక్రమించి నిర్మిస్తున్న నిర్మాణాలకు అడ్డుకట్ట పడడం లేదు.



మియాపూర్ లక్ష్మీనగర్‌లో జీ+2 పర్మిషన్ తీసుకుని అదనంగా రెండుఅంతస్తులు, అదనంగా నాలుగు అంతస్తులను నిర్మిస్తున్నా అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదు. మరోపక్క మదీనగూడ, మియాపూర్, నల్లగండ్ల, శ్రీరాంనగర్, మాదాపూర్ అయ్యప్పసొసైటీ, మసీద్‌బండ ప్రాంతాల్లో పుట్టగొడుగులా అదనపు అంతస్తులు వెలుస్తున్నా పట్టించుకోవడం లేదు. ఇటీవల అంజయ్యనగర్‌లో పక్కపక్కనే రెండు బిల్డింగ్‌లు నిర్మాణం జరిగినప్పుడు పక్క బిల్డింగ్ ఒరిగిపోయింది. దీంతో జనం పరుగులు తీయాల్సి వచ్చింది. తర్వాత అధికారులు ఆ బిల్డింగ్‌ను చాకచక్యంగా నేలమట్టం చేశారు. దీనికి కారణం 60గజాల్లో ఐదు ఆరు అంతస్తులు నిర్మించడమేనని అధికారులు తేల్చారు. సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లో అదనపు అంతస్తుపై ఫిర్యాదు అందడంతో స్పందించి వెంటనే చర్యలు తీసుకున్న అధికారులు మిగతా ప్రాంతాల్లో ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నించారు. గంగారం పెద్దచెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతంలో ఉన్న అనేక భవనాలకు నోటీసులు ఇచ్చారు. ఈర్లచెరువులో రెండు అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. కేఎస్ఆర్ ఎన్‌క్లేవ్ అనుమతులు ఇచ్చిన చందానగర్ సర్కిల్ డీసీ సుధాంష్‌పై కేసు కూడా నమోదయింది. ఇంత జరుగుతున్నా ఇప్పటికైనా చందానగర్, శేరిలింగంపల్లి సర్కిళ్లలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, అదనపు అంతస్తు దారులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


అనుమతులకు మించి జరుగుతున్న అదనపు అంతస్తుల భవన నిర్మాణాలు

దృష్టికి వచ్చిన వాటిని కూల్చివేస్తున్నాం



చందానగర్ సర్కిల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో అనుమతులకు మించి నిర్మిస్తున్న నిర్మాణాలపై ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిపై టౌన్‌ప్లానింగ్ నోటీసులు జారీచేసి పరిశీలించి కూల్చివేస్తున్నాం. దీనిపై టౌన్‌ప్లానింగ్ అధికారులకు ఆదేశాలు సైతం జారీ చేస్తాం. అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకుంటాం.

– ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి, చందానగర్ సర్కిల్

జనవరి 4 నుంచి మాస్టర్స్ అథ్లెట్స్ పోటీలు

గచ్చిబౌలి, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి బాలయోగి స్టేడియంలో జాతీయ మాస్టర్స్ అథ్లెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 4,5 తేదీల్లో మాస్టర్స్ పోటీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర మాస్టర్స్ అధ్యక్షుడు మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కొండా విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం బాలయోగి స్టేడియంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మాస్టర్స్ అథ్లెట్ పోటీల్లో 30 నుంచి 100 ఏళ్ల వయస్సు ఉన్న వారు క్రీడల్లో తమ నైపుణ్యం ప్రదర్శించే అవకాశం ఉందన్నారు. ఈ క్రీడల్లో సుమారు 1000 మంది పాల్గొంటున్నారని అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ పోటీల్లో రన్నింగ్, త్రోబాల్, వాకింగ్, జంపింగ్‌ఇతర క్రీడలు నిర్వహించనున్నట్లు వివరించారు. పోటీల్లో ప్రతిభ చూపిన ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారు కేరళ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ పోటీల్లో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. సమావేశంలో మాస్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పద్మాదేవేందర్‌రెడ్డి, ప్రభు, రంగారెడ్డి జిల్లా ప్రతినిధులు నూనె సురేందర్, స్వాతిగౌడ్ పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు


క్యాంపస్ పరిసరాలను పరిశీలించి, అధికారులకు సూచనలిస్తున్న ఇన్‌చార్జి వీసీ డాక్టర్ బాలకిష్టారెడ్డి, పక్కన రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు

జేఎన్‌టీయూలో ప్రతి సోమవారం 'క్లీన్ అండ్ గ్రీన్'

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): జేఎన్‌టీయూ ఇన్‌చార్జ్ వీసీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ బాలకిష్టారెడ్డి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. యూనివర్సిటీ క్యాంపస్ పరిసరాలను శుభ్రంగా ఉంచేందుంకు కీలకనిర్ణయం తీసుకున్నారు. ఇకపై ప్రతి సోమవారం పరిశుభ్రత వారంగా పాటించాలని అధికారులకు సూచించారు. ఇందులో పారిశుధ్య కార్మికులతో పాటు ఇంజనీరింగ్ విభాగం సిబ్బందిని, ఎన్ఎస్ఎస్ వలంటీర్లను, విద్యార్థులు, ఉద్యోగులు, అధికారులను కూడా భాగస్వాములను చేయాలని, ఈ మేరకు అన్ని విభాగాలకు సర్క్యులర్ జారీచేయాలని రిజిస్ట్రార్‌కు సూచించారు. కాగా, శనివారం ఉదయం 8గంటలకు వర్సిటీ రెక్టార్ విజయకుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావుతో కలిసి వీసీ బాలకిష్టారెడ్డి క్యాంపస్ పరిసరాలను పరిశీలించారు. ప్రధాన ద్వారం నుంచి పరిపాలన భవనం వరకు క్లీన్‌అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల హామీని సీఎం నిలబెట్టుకోవాలి

బర్కత్‌పుర, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి పే స్కేల్ అమలు చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. శనివారం బషీర్‌బాగ్‌లోని ఆలియా కళాశాలలో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలో ఆయన పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్‌లో సమగ్ర శిక్ష ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని దానిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 20 వేల మంది సమగ్ర శిక్ష ఉద్యోగులు జిల్లా, మండల, స్కూల్ కాంప్లెక్స్, పాఠశాల, కేజీబీవీ స్థాయిలలో సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారని, గత 18 ఏళ్లుగా కనీస వేతనం కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని, రూ.20 లక్షల జీవిత బీమా, రూ.10 లక్షల ఆరోగ్య బీమా, పదవీ విరమణ పొందిన వారికి రూ.25 లక్షల బెనిఫిట్స్ అందజేయాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖ నియామకాలలో వెయిటేజీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీసీ సంఘాల నేతలు నీల వెంకటేష్, రాజునేత, నిఖిల్, తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నగర అధ్యక్ష, కార్యదర్శి కె.శ్రీనివాస్, సరిత, నాయకులు నవనీత, వాణి, మోహన్, శ్రీనివాస్, రమ్యారెడ్డి, ప్రణీత పాల్గొన్నారు.


సమగ్ర శిక్ష ఉద్యోగుల దీక్షలో పాల్గొన్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

యువకుడి అదృశ్యం


మహేష్

రాయదుర్గం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్నం వస్తానని చెప్పి ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన వ్యక్తి అదృశ్యమైన సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై జగదీశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపులి పాక గ్రామం, పెనమలూరు మండలం, కృష్ణా జిల్లా ఏపీకి చెందిన కోట వెంకటేశ్వరరావు కుమారుడు కోటా మహేష్(33) స్థానికంగా మెడికల్ షాపు నుడుపుతునాడు. ఈ నెల 20వ తేదీన ఉదయం 8 గంటల సమయంలో తాను మధ్యాహ్నం వస్తానని ఇంట్లో చెప్పి బయటకు వెళ్లాడు. ఎంతకూ తిరిగి రాకపోయే సరికి మహేష్ స్నేహితులను విచారించగా హైదరాబాద్‌కు వచ్చాడని తెలిసింది. అంజయ్యనగర్‌లోని నాడనందేశ్వర మెన్స్ హాస్టల్‌లో తన స్నేహితుడు సాయిరామ్ వద్దకు 21వ తేదీన వచ్చాడు. అక్కడ రెండు రోజుల్లో వచ్చి హాస్టల్‌లో చేరుతానని హాస్టల్ వార్డెన్‌కు చెప్పి వెళ్లినట్లు కుటుంబ సభ్యులకు తెలిసింది. దీంతో వస్తాడులే అనుకున్న తండ్రి మహేష్‌కు ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో రెండు మూడు రోజులు వేచి చూసిన కుటుంబ సభ్యులు ఎంతకూ మహేష్ జాడ తెలియక పోవడంతో శనివారం రాయదుర్గం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఒడిశా టు మహారాష్ట్రకు గంజాయి సరఫరా

- ఇద్దరి అరెస్ట్, ఒకరు పరారీ
- 10 కిలోల పొడి స్వాధీనం

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఒడిశా నుంచి సికింద్రాబాద్ మీదగా మహారాష్ట్రకు రైలులో పొడి గంజాయి సరఫరా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల్ని సికింద్రాబాద్ రైల్వే పోలీసులు అరెస్టు చేశారని సికింద్రాబాద్ రైల్వే డీఎస్పీ జావీద్, సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్ తెలిపారు. మరొకరు పరారీలో ఉన్నారని పేర్కొన్నారు. శనివారం సికింద్రాబాద్ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ జావీద్, సీఐ సాయి ఈశ్వర్‌గౌడ్ మాట్లాడారు. ఉత్తర్ ప్రదేశ్ బండ జిల్లా ఫైలానీ బారగాన్ గ్రామానికి చెందిన మోహిత్ (29) అరుణ్ కుమార్ (28) దిపక్‌కుమార్ (22) ముగ్గురు కలిసి ఒడిశా నుంచి 10.143 కిలోల పొడి గంజాయి సరుకును కొనుగోలు చేశారు. విశాఖపట్నం నుంచి ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలులో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ మీదుగా మహారాష్ట్రకు సరుకుతో బయలుదేరారు. శుక్రవారం రాత్రి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్న ఎల్‌టీటీ ఎక్స్‌ప్రెస్ రైలులో ప్లాట్ ఫాం నంబరు 2లో ఆగింది. శనివారం రాత్రి ఎల్‌టీటీ రైలులో జనరల్ కోచ్‌లో సికింద్రాబాద్ రైల్వే పోలీసులు తనిఖీలు చేస్తుండగా మోహిత్ అక్కడి నుంచి పారిపోగా పోలీసులకు అరుణ్‌కుమార్, దీపక్‌కుమార్ పట్టుబడ్డారు. వీరి నుంచి 10.143 కిలోల పొడి గంజాయి ఉన్న బ్యాగులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సరుకు విలువ 2లక్షలా 52వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న మోహిత్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. పట్టుబడిని ఇద్దరిని పోలీసులు రిమాండుకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.



అరెస్టు చేసిన ఇద్దరు నిందితులు, స్వాధీనం చేసుకున్న గంజాయిని చూపుతున్న రైల్వే పోలీసులు

పేదల పెన్నిధి పీజేఆర్


పాపిరెడ్డికాలనీలో పీజేఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బద్దం కొండల్‌రెడ్డి తదితరులు


పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న జగదీశ్వర్‌గౌడ్, జైపాల్


గంగారంలో పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉరిటి వెంకట్‌రావు తదితరులు

మియాపూర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎల్పీనేత పి.జనార్దన్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని హాఫీజ్‌పేట డివిజన్ పరిధిలోని గంగారంలో ఆయన విగ్రహానికి ఎంబీసీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపెటి జైపాల్‌తో కలిసి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ జగదీశ్వర్‌గౌడ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ పీజేఆర్ పేదలకు చేసిన సేవలను గుర్తు చేశారు. తాము రాజకీయంగా ఎదగడానికి పీజేఆర్ ముఖ్యపాత్ర పోషించారని ఖైరతాబాద్ నియోజకవర్గంలో భాగమైన శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి సేవలను వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు. టి.కృష్ణ, నల్ల సంజీవరెడ్డి, సునీతారెడ్డి, వెంకట్‌రావు, శేఖర్ ముదిరాజ్, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చందానగర్‌లో..

చందానగర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): మాజీ మంత్రి, సీఎల్పీ నేత జనార్దన్‌రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని జంటసర్కిళ్లలో నివాళులర్పించారు. గంగారం హుడాకేప్ వద్ద పీజేఆర్ విగ్రహానికి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఉరిటి వెంకట్రావ్ ఆధ్వర్యంలో పీజేఆర్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్, ఏంబీసీ చైర్మన్ జైపాల్ హాజరై పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, కృష్ణ, రాజన్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పాపిరెడ్డికాలనీలో...

పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేసిన గొప్ప నేత పీజేఆర్ అని పాపిరెడ్డికాలని అసోసియేషన్ అధ్యక్షుడు బద్దం కొండల్‌రెడ్డి అన్నారు. కాలనీలో పీజేఆర్ విగ్రహానికి పలువురు నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీజేఆర్ చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు లింగారెడ్డి, రాంబాబు, ఎస్‌పిరెడ్డి, రమణయ్య, కుమార్, కాశీనాథ్ గుప్తా కొండల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఆట కావాలా? పాట కావాలా? క్రికెట్ ఆడాలా? యోగా చేయాలా? వ్యాయామం చేయాలా? సినిమా, సీరియళ్ల షూటింగ్ చూడాలా? ప్రకృతి ఒడిలో సేదతీరాలా? ఏపుగా పెరిగిన చెట్ల మధ్యలో జాగింగ్ చేయాలా? స్వచ్ఛమైన గాలి పీల్చాలా? అయితే చలో హెచ్ఎంటీ అంటున్నారు పరిసర ప్రాంత కాలనీలు, బస్తీల ప్రజలు. ఒకప్పుడు వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించిన హిందుస్థాన్ మెషిన్ టూల్స్ ప్రాంతం.. ఇప్పుడు ఆహ్లాదానికి కేరాఫ్‌గా మారింది.

చలో..ఖేలో..

ఆహ్లాదం, ఆరోగ్యం పంచుతున్న హెచ్ఎంటీ అటవీ ప్రాంతం

- ప్రత్యేక ఆకర్షణగా ఊడల మర్రి, నెమళ్లు
- రోజూ వేలాది మంది యోగా, వ్యాయామం, క్రీడలు
- అనేక సినిమా, సీరియళ్ల షూటింగ్..



క్రికెట్, వాలీబాల్ ఆడుతున్న యువకులు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఒకప్పుడు వేలాది మంది కార్మికులకు ఉపాధి కల్పించిన హిందుస్థాన్ మెషిన్ టూల్స్(హెచ్ఎంటీ) పరిశ్రమ ప్రస్తుతం మూతపడింది. అయితే ఈ పరిశ్రమకు సంబంధించి 1000 ఎకరాలకు పైగా భూమి ఉంది. ఇక్కడ జీహెచ్ఎంసీ, హెచ్ఎంటీ యాజమాన్యం, పర్యావరణ ప్రేమికులు భారీగా మొక్కలను పెంచడంతో అటవీప్రాంతంగా అవతరించింది. మధ్యలో అంతర్గత రహదారులు, కాలిబాటలు కూడా ఉన్నాయి. వేల ఎకరాలు ఉండడం, అటవీ ప్రాంతం కావడంతో వర్షంనీరు నిలిచేందుకు అక్కడక్కడా గుంతలు, చెక్ డ్యామ్‌లు సైతం అప్పట్లో కట్టించారు. ప్రస్తుతం ఈ అటవీప్రాంతం ప్రజలకు ఆరోగ్యంతోపాటు ఆహ్లాదాన్ని పంచుతోంది. గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల పరిధిలో హెచ్ఎంటీ ప్రాంతం విస్తరించి ఉంది. గాజులరామారం, కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ప్రాంతాల్లోని చింతల్, చంద్రాగనగర్, భగత్‌సింగ్‌నగర్, నందానగర్, కుత్బుల్లాపూర్ గ్రామం, జీడిమెట్ల, షాపూర్‌నగర్, గాజులరామారం, ఐడీపీఎల్, గణేష్‌నగర్, బాపునగర్, పద్మానగర్ ఫేజ్-1, 2, చెరుకుపల్లి ఇలా వందల సంఖ్యలో ఉన్న కాలనీలు, బస్తీల ప్రజలకు ఒక జీవధారగా మారింది.

పచ్చని చెట్లే ప్రత్యేక ఆకర్షణ..

హెచ్ఎంటీ స్థలంలో లక్షలాది సంఖ్యలో ఉన్న పచ్చని చెట్లు, పక్షుల కిలకిలా రాగాలు, నెమళ్ల సంచారం, పావురాల గుంపులు ఇక్కడికి వెళ్లే వారికి దర్శనమిస్తాయి. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6, 7 గంటల వరకు ఇక్కడికి వేలాది ప్రజలు వ్యాయామం, యోగాసనాలు చేసుకునేందుకు వస్తారు. అడవిలో ఒక క్రమ పద్ధతిలో నాటిన చెట్ల మధ్యలోంచి వాకింగ్, జాగింగ్ చేయడం గొప్ప అనుభూతి పొందుతున్నారు. అక్కడక్కడ ఉన్న బండరాళ్ల(గుండ్లు)పై యోగాసనాలు చేస్తూ.. ఉత్తేజితులవుతున్నారు. దీంతో ఈ ప్రాంతం సమీప కాలనీలు, బస్తీల ప్రజలకు, క్రీడాకారులకు డెస్టినీగా పేరుపొందుతుంది.


క్రీడలకు నెలవు..

ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అనే తేడా లేకుండా పిల్లలు, పెద్దలు, విద్యార్థులు, క్రీడాకారులు ఇక్కడికి వచ్చి ఆటలాడుతున్నారు. క్రికెట్, వాలీబాల్, షెటిల్ వంటి తదితర క్రీడలను ఆడుతూ ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. అక్కడక్కడ పిల్లలు ఆడుకునేందుకు క్రీడా పరికరాలు సైతం ఉన్నాయి. ప్రధానంగా చెట్లమధ్యలో ఉన్న ఖాళీస్థలాల్లో నెట్‌లు ఏర్పాటు చేసి ఉండడంతో, కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి షెటిల్ ఆడుతూ ఎంజాయ్‌చేస్తున్నారు. ఆటలాడుతున్న సమయంలో వచ్చే నెమళ్లను చూస్తూ పిల్లలు సంబురడిపోతున్నారు.

మరో ఊడల మర్రి..

హెచ్ఎంటీ అటవీ ప్రాంతంలోని మధ్యలో ఓ భారీ మర్రిచెట్టు ఉంది. వందల సంవత్సరాల వయసు గల ఈ చెట్టుకు ఊడలు వచ్చి ఉండడంతో పాటు పరిసరాల్లో పచ్చని చెట్లుండడం ప్రజలను ఆకర్షిస్తోంది. ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో ఉన్న ఊడల మర్రిని చూడని వారు ఇక్కడికి వచ్చి చూడడం, మా వద్ద కూడా ఓ ఊడల మర్రి ఉందంటూ ఇరుగు పొరుగు వారికి చెప్పుకోవడం, ఫోన్లలో స్టేటస్ పెట్టుకోవడం జరుగుతోంది. ఈ మర్రి చెట్టు కింద ఉన్న ఊడలకు భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పరిసరాల్లో ఉన్న చెట్లకు సైతం రంగులు అద్దడంతో చూపరులను ఆకట్టుకుంటోంది. కొన్ని సినిమాలు, ప్రైవేట్ పాటలను చిత్రీకరించేందుకు ఈ మర్రి చెట్టు ఉపయోగపడుతుందని స్థానికులు తెలుపుతున్నారు. కొందరు భక్తులు ఈ చెట్టు వద్దకు వచ్చి భోజనాలు వండుకుని తినడంతో సరదాగా కుటుంబ సభ్యులతో టూర్‌కు పోయినట్టుగా ఉంటుందని తెలుపుతున్నారు.





నెమలి సంచారం



ఆహ్లాదంగా వరుస క్రమంలో చెట్లు

స్వచ్ఛమైన వాతావరణం



నేను నగరంలో ఓ ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ నిత్యం బిజీగా ఉంటాను. పనిలో పడుతూ కుటుంబ సభ్యులతో ఎక్కడికీ వెళ్లలేకపోతుండేవాడిని. కొందరు చెప్పడంతో ఒకరోజు నేను వచ్చి హెచ్ఎంటీ అటవీ ప్రాంతాన్ని చూశాను. సెలవు దొరకిన ప్రతిసారి మా భార్య, పిల్లలు, ఇంటి పక్కన వారితో ఇక్కడికి వస్తాను. పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదంగా ఉండేలా షెటిల్ ఆడడం, వాకింగ్ చేయడం జరుగుతోంది. నగరంలో కాలుష్యం పెరుగడంతో మంచి వాతావరణం దొరకడం కష్టమనిపించేది. కానీ హెచ్ఎంటీకి వచ్చాక తెలిసింది. నగరంలోనూ ఇంతమంచి వాతావరణం దొరుకుతుందని అనుకోలేదు. ఎవరైనా ఖాళీ సమయం దొరికితే ఇక్కడికి కుటుంబ సభ్యులతో వచ్చి ఎంజాయ్ చేయడానికి బాగుంటుంది.

- శివ, గణేష్‌నగర్, చింతల్ వాసి



హెచ్ఎంటీ అటవీ ప్రాంతంలోని ఊడల మర్రి చెట్టు, పరిసరాలు





ఊడల మర్రి వద్ద సినిమా షూటింగ్



పీజేఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న శ్రీశైలంగౌడ్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పీజేఆర్

షాపూర్‌నగర్, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ పీజేఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శనివారం షాపూర్‌నగర్‌లో నివాసంలో జరిగిన కార్యక్రమంలో కూన మాట్లాడుతూ పీజేఆర్ కార్మిక నాయకుడు, ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల కోసం పరితపించే నాయకుడిగా పేద వారి హృదయాల్లో చెరగని ముద్రవేశారని కొనియాడారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎం.రాముగౌడ్, మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



మదన్‌గౌడ్‌ని సన్మానిస్తున్న కార్మికులు

యూనియన్ ఎన్నికల్లో టీఆర్ఎస్‌కేవీ విజయం

షాపూర్‌నగర్, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి లేబర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ట్రిబువల్ ఎలక్ట్రానిక్స్ యూనిట్- 1 రామచంద్రాపురంలో గల పరిశ్రమ ఎన్నికల్లో కార్మికనేత, శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్‌గౌడ్ టీఆర్ఎస్‌కేవి నుంచి విజయం సాధించారు. పరిశ్రమలో మొత్తం 60 మంది ఓటర్లు ఉండగా, వీటిలో టీఆర్ఎస్‌కేవీ యూనియన్‌కి 31ఓట్లు, సీఐటీయూకు 29 ఓట్లు వచ్చాయి. కేవలం రెండు ఓట్ల తేడాతో షాపూర్‌నగర్‌కు చెందిన మదన్‌గౌడ్ విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో కార్మిక నాయకులు కే.సుభాష్, కే. రాంబాబు, జి.మోహన్‌కుమార్‌లు, కార్మికులు పాల్గొన్నారు.



విద్యార్థులు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కళాశాల విద్యార్థుల గెట్ టు గెదర్

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : చింతల్‌లోని భాగ్యరథి జూనియర్ కళాశాల 2024-25 బ్యాచ్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో గెట్ టు గెదర్ రంగారెడ్డినగర్ డివిజన్‌లోని ఎస్ఆర్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో శనివారం జరిగింది. విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ వెంకటేష్‌రెడ్డి హాజరై ప్రసంగిస్తూ జీవితంలో ఉన్నత లక్ష్యాలను సాధించాలంటే కష్టపడి చదవాలని విద్యారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జయశంకర్‌గౌడ్, రమేష్‌బాబు, రామకృష్ణ, గోవిందరెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల ఫేజ్-5 11కేవి ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, అలాగు జీడిమెట్ల ఫేజ్-3లో 11కేవి ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని షాపూర్‌నగర్ సబ్‌స్టేషన్ ఏఈ ఈ.ఎస్.ఆర్.క్రిష్ణ తెలిపారు. విద్యుత్ అంతరాయానికి చింతిస్తున్నామని, ప్రజలు సహకరించాలని కోరారు.

వైద్యులు, నర్సుల నిర్లక్ష్యంతోనే శిశువు మృతి

- ఈ నెల 26న ఆస్పత్రి ఆవరణలోనే ప్రసవం
- ఆస్పత్రి ఎదుట బంధువులు, కుటుంబ సభ్యుల ఆందోళన

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 28(ఆంధ్రజ్యోతి): వైద్యులు, నర్సుల నిర్లక్ష్యంతోనే శిశువు చనిపోయిందని బంధువులు, కుటుంబ సభ్యులు ఆస్పత్రి ఎదుట ఆందోళన చేశారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మెదక్ జిల్లా, తూప్రాన్ మండలం, మనోహరాబాద్‌కు చెందిన ప్రభాకర్ భార్య జ్యోతిక పురిటి నొప్పులతో ఈ నెల 25న కొంపల్లి మున్సిపల్‌లోని ఓ ఆస్పత్రికి వచ్చింది. 26న ఉదయం ఆపరేషన్ థియేటర్‌కు తీసుకు వెళ్లిన అక్కడి వైద్యులు, నర్సులు పట్టించుకోకపోవడంతో ఆస్పత్రి ఆవరణలోనే ప్రసవించి, బేబీకి ప్రాణం పోసింది. శిశువు పరిస్థితి సీరియస్‌గా ఉండటంతో కుటుంబసభ్యులు మరో పిల్లల ఆస్పత్రికి తరలించారు.

అప్పటి నుంచి చికిత్స పొందుతూ శనివారం శిశువు మృతి చెందింది. దీంతో కుటుంబసభ్యులు, బంధువులు శనివారం సురేఖ ఆస్పత్రి వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. నర్సులు సరిగా వైద్యం చేయకపోవడం, వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే శిశువు మృతిచెందినదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఆస్పత్రి యాజమాన్యం ఈ విషయం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఘటన స్థలానికి చేరుకొన్న పోలీసులు ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పారు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మృతి చెందిన శిశువు కుటుంబానికి ఆస్పత్రి యాజమాన్యం ఒప్పందం కుదుర్చుకున్నట్లుగా సమాచారం.

చెత్తను అక్రమంగా డంపింగ్ చేసే వారిపై చర్యలు తీసుకోవాలి : ఎమ్మెల్యే

నిజాంపేట్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : నిజాంపేట్ కార్పొరేషన్ బాచుపల్లి, నిజాంపేట్‌కు మధ్యలో ఉన్న డబుల్ బెడ్‌రూమ్‌ల వద్ద రాత్రి సమయంలో చెత్తను అక్రమంగా డంపింగ్ చేస్తున్న ప్రాంతాన్ని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పర్యవేక్షించారు. అక్కడ పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉంటూ, రాత్రి సమయాల్లో అక్రమంగా చెత్త డంపింగ్, చెత్తను తగలబెడుతున్న వారిని గుర్తించి కఠినంగా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సాబేర్ అలీ, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్ యాదవ్, మండల డిప్యూటీ తహశీల్దార్ ప్రభుదాస్, బీఆర్ఎస్ నాయకులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

టీడీపీ పూర్వ వైభవానికి కృషి చేయాలి

జీడిమెట్ల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో తెలుగుదేశం పార్టీ పూర్వవైభవానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సీనియర్ నాయకులు అవిరినేని శ్రీనివాసరావు(బర్ల శ్రీను) అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ చేపట్టిన సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా పొలిట్‌బ్యూరో సభ్యులు, కేంద్ర ప్రధాన కార్యదర్శి, మాజీ శాసన సభ్యులు బక్కని నర్సింహులు చేతుల మీదుగా అవిరినేని శ్రీనివాసరావు లక్ష రూపాయలు చెల్లించి పార్టీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావును బక్కని నర్సింహులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులైన అన్నీ స్థాయిల నాయకులకు జాతీయ తెలుగుదేశం పార్టీ తరపున నర్సింహులు ధన్యవాదాలు తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నిజాంపేట్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అనారోగ్యంతో బాధపడుతున్న కొందరు ఆర్థిక సహాయం కోసం సీఎం రిలీఫ్‌ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. బాధితులకు సీఎం రిలీఫ్ నుంచి విడుదలైన చెక్కులను రూ. 1,47,000 సుజాత, వెంకటమ్మ, కృష్ణ, షేక్ నూరిస్సా శ్రీలత, నరేష్, లలితలకు బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా పేదలకు మేలు జరుగుతుందన్నారు. అనారోగ్యం బారిన పడిన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జేమ్స్, పాల కృష్ణ, ఎం.శ్రీనివాస్, సంజీవరెడ్డి, శ్రీనివాస్, గణేష్, శివ, శ్రీధర్‌రెడ్డి, కార్యకర్తలు ఉన్నారు.



చెక్కులను పంపిణీ చేస్తున్న కొలన్ హన్మంతరెడ్డి

నా పేరు డాక్టర్ గోపాల్.. న్యూరో సర్జన్

- ఓ ఆస్పత్రి సీఈఓకు టోకరా

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కొంపల్లిలోని ఓ ఆసుపత్రి సీఈఓకు మాయ మాటలు చెప్పి, ఫోన్‌పే ద్వారా ఐదు వేల రూపాయాలను ఓ నకిలీ డాక్టర్ తస్కరించాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొంపల్లి ప్రాంతంలో వి.శశిధర్‌గౌడ్ గౌతమ్ నీరో కేర్ సెంటర్‌లో సీఈఓగా పనిచేస్తున్నాడు. అతడికి గత నెల 22న మధ్యాహ్నం 2.20 గంటలకు డాక్టర్ గోపాల్, న్యూరో సర్జన్ పేరుతో ఓ ఫోన్‌కాల్ వచ్చింది. మీ ఆసుపత్రి ఎండీ నా స్నేహితుడని ఆ వ్యక్తి తెలిపాడు. అలాగే మా మామకు యాక్సిడెంట్ అయింది, అంబులెన్స్‌లో మీ ఆసుపత్రికి పంపిస్తున్నాను, ఆయన ఫోన్‌పే లిమిట్ దాటిపోయిందని, 5వేల రూపాయాలు ఫోన్‌పే చేస్తే అంబులెన్స్‌కు చెల్లిస్తారని చెప్పాడు.

నకిలీ డాక్టర్ చెప్పిన విధంగా శశిధర్‌గౌడ్ 5వేల రూపాయాలు చెల్లించాడు. ఎంతకూ యాక్సిడెంట్ కేసు రాకపోవడంతో తిరి గి ఫోన్ చేయగా, అతడు అసభ్య పదజాలంతో దుర్భషలాడాడు. మోసపోయానని తెలిసి శశిధర్ పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నకిలీ డాక్టర్ గుంటూరు జిల్లా, కాకుమాను ప్రాంతంలోని గరికపాడు గ్రామానికి చెం దిన భార్గవ్‌గా గుర్తించి శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



నకిలీ డాక్టర్ గుర్రం భార్గవ్



హెడ్‌కానిస్టేబుల్ రాజశేఖర్‌ను అభినందిస్తున్న డీసీపీ సురేష్‌కుమార్

పోలీసులకు అభినందనలు

- కమిషనర్ అవినాష్ మహంతి

జీడిమెట్ల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): నేషనల్ లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ ప్రథమస్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి పోలీసులను అభినందించారు. కేసుల పరిష్కారంలో కృషిచేసిన పోలీస్ సిబ్బంది, హెడ్ కానిస్టేబుల్ రాజశేఖర్, కానిస్టేబుల్ నాగయ్య, రవినాయక్, శ్రీకాంత్, హోంగార్డు మోహన్‌లను శనివారం డీసీపీ కార్యాలయంలో బాలానగర్ డీసీపీ కె.సురేష్‌కుమార్ నగదు బహుమతితో సత్కరించారు. జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ఏసీపీ జి.హన్మంతరావు, కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



నియామకపత్రాన్ని అందజేస్తున్న వడ్డెర సంఘం నాయకులు

వడ్డెర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకం

గాజులరామారం, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ రాష్ట్ర వడ్డెర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ బోందాసు శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా వడ్డెర మురళీ నియమితులయ్యారు. వీరికి అఖిల భారత వడ్డెర సంఘ జాతీయ అధ్యక్షుడు వేముల లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాస్, వడ్డెర సంఘం కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు తిరుమలా దేవి, రాష్ట్ర అధ్యక్షులు రాము, రాష్ట్ర కార్మిక అధ్యక్షులు గోపాల్, మంజుల, రమేష్, నగేష్, వెంకటేష్, హస్తయ్య పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఈటల రాజేందర్

బీజేపీలో చేరిన బస్తీ అసోసియేషన్ సభ్యులు

జీడిమెట్ల, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జేకే శేఖర్‌యాదవ్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట డివిజన్‌కు చెందిన జగద్గిరినగర్ బస్తీ అసోసియేషన్ అధ్యక్షులు జగన్‌ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముత్యాలు, ఉపాధ్యక్షులు యాదగిరి రాజు, కోశాధికారి భిక్షపతులు, మరికొంత మంది మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ సమక్షంలో బీజేపీలో చేరారు. వీరికి ఈటల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బీజేపీ ఇన్‌చార్జి అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, బీజేపీ నాయకులు గిరివర్ధన్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, గండి రాజుయాదవ్‌లు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవాలు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 28 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్‌లోని ఎంఎన్‌రెడ్డినగర్‌లోని శ్రీకాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం 8 నుంచి గణపతి నవగ్రహ, సుబ్రహ్మణ్య మన్యుసూక్త, మృత్యుంజయ సహిత రుద్రహోమం, చండీహోమం, పూర్ణాహుతి, శివకళ్యాణం పూజలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజలకు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ హాజరై ఆలయంలో పూజలు నిర్వహించారు. భక్తులు పాల్గొని మొక్కులను చెల్లించుకొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

అనంతరం భక్తులకు ఆలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు, ఆలయ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ శివరామ్‌రెడ్డి, కోశాధికారి పి.రాము, పీఎస్ శంకర్, జి.భరత్, సలహాదారులు ల మోహన్, బీఆర్ఎస్ డివిజన్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.